# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం 31 అక్టోబర్ 2025 పేజీలు 8


2023లో కల్పవృక్ష వెంచర్ నిర్వాహకులు, పర్మిషన్ లేని నాలా డైవర్షన్.. ఫైల్‌ఫోటో..




బహుదూర్‌పల్లి విలేజ్ మ్యాప్‌లో ఉన్న, బండ్లబాట, శంకరమ్మ కుంట భౌతికంగా మాయమైన విషయం సంబంధిత అధికారులకైనా తెలుసో..? తెలియదో అర్థం కాని పరిస్థితి.. ఓవైపు మంత్రులు, ప్రజాప్రతినిధుల సిఫార్సులు, మరోవైపు అధికారుల ధనార్జన దాహార్తికి, చెరువులు, నాలాలు కనుమరుగు అవుతున్నాయి.. కుండపోత వర్షాలతో హైదరాబాద్ మహానగరం జలమయం అవుతుంటే..! ఇప్పుడు నగర శివారు ప్రాంతాంలను కూడా, భవిష్యత్తు వరద విపత్తులకు పునాదులు వేస్తున్నారు.. హైరైజ్ టవర్‌ల నిర్మాణాలతో "చెరువులు-నాలాలు" బహిరంగంగానే ఆక్రమణలకు గురవుతుంటే..! సంబంధిత అధికారులు తప్పుడు నివేదికలు జారీచేసి, బడా నిర్మాణ సంస్థలకు అండగా ఉంటున్నారు.. అందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే పదుల సంఖ్యలో చెరువులు, నాలాలు, గొలుసుకట్టు కాలువలు ఉన్నాయి.. ప్రస్తుతం బహుదూర్‌పల్లి విలేజ్ పరిధిలో కనుమరుగు అయిన "శంకరమ్మ కుంట" బండ్లబాట, గ్రామ నక్షలోనే కనిపిస్తున్నాయి.. భౌతికంగా ఎక్కడున్నాయో తెలియడం లేదు.. నేరెళ్ళకుంట, కూడా ఆక్రమణకు సిద్ధమవుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి..
**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 30:**


# మ్యాపులో "పదిలం"..! భౌతికంగా "మాయం"..!

## గ్రామ నక్షలో ఉన్న "బండ్లబాట-శంకరమ్మకుంట" కనుమరుగు..!

- హైరైజ్ టవర్‌ల నిర్మాణాలతో..! బహుదూర్ పల్లికి పొంచి ఉన్న ముప్పు..?
- సహజ సిద్ధమైన నీటి ప్రవాహానికి, హైరైజ్ టవర్‌ల తాకిడితో "ఉక్కిరిబిక్కిరి"..!
- బాబాఖాన్ లేక్‌విడి నెం .2856 చెరువు నాలాను 17 గుంటలు ప్రైమార్క్ కబ్జా..!
- ప్రైమార్క్ కబ్జా వివాదం తేలక ముందే..! బహుదూర్‌పల్లిలో తెరపైకి మరో వివాదం..
- బహుదూర్‌పల్లి విలేజ్ మ్యాప్‌లో ఉన్న బండ్లబాట, శంకరమ్మ కుంట ఎక్కడ..?
- విలేజ్ మ్యాప్‌లో భద్రంగానే ఉన్నప్పటికీ..! భౌతికంగా కనుమరుగైన వైనం..
- పట్టింపులేని సంబంధిత శాఖల అధికారుల విధులు.. పలుకుబడికే ప్రాధాన్యత..!

-2లో



బహుదూర్‌పల్లి గ్రామ నక్షలో, ప్రైమార్క్ కింద నాలా స్పష్టంగా కనిపిస్తుంది.. బండ్లబాట, శంకరమ్మకుంట చూడవచ్చు..

# మైనార్టీ ఓట్ల కోసమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణ



హైదరాబాద్ పెన్ పవర్: మైనార్టీ ఓట్ల కోసమే ఎమ్మెల్యే కాని అజారుద్దీన్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిని చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని విస్తరించడంపై ప్రజలు ఆలోచించాలన్నారు. గురువారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ కిషన్‌రెడ్డి మాట్లాడారు. "అజారుద్దీన్ దేశానికి సేవ చేశారా? అయితే 2023 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓడించారు? ఆయనపై అనేక కేసులున్నాయి. దేశ గౌరవానికి

-3 లో

# అక్రమ నిర్మాణాలపై.. రెవెన్యూ "ఉక్కుపాదం"..!

## బాధ్యతలు చేపట్టిన రోజే.. సత్తా చాటిన బాచుపల్లి తహాశీల్దార్..

- బాచుపల్లి-నిజాంపేట్" ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు ..!
- తహాశీల్దార్ వాణిరెడ్డి ఆదేశాలతో ఆర్‌ఐల ఆధ్వర్యంలో కూల్చివేతలు..
- బాచుపల్లి సర్వే నెం.290, 292 మరియు నిజాంపేట్ సర్వే నెం.191లో నిర్మాణాలు..
- గ్రామానికో "జిపివో" నియామకం ప్రభుత్వ భూముల లెక్కలు తేల్చేందుకు..




-3 లో

# మ్యాపులో "పదిలం"..! భౌతికంగా "మాయం"..!



నర్సాపూర్ హైవే సర్వీస్ రోడ్డులో నాలా డైవర్షన్ పైప్‌లైన్.. వృత్తంలో మ్యాన్ హెూల్..ఫైల్‌ఫోటో..



కల్పవృక్ష వెంచర్ నిర్మాణం కంటే, ముందు తీసిన రేర్ ఫోటో.. ఫైల్‌ఫోటో..



లింగం చెరువుకు వెళ్ళే కట్టుకాలువ ఈ రోడ్డుకిందే ఉంది..



బహుదూర్‌పల్లి చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు..

బహుదూర్‌పల్లి గ్రామంలో హెచ్‌ఎండిఏ అనుమతులతో నిర్మించే హైరైజ్ టవర్‌ల నిర్మాణాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి.. లేకపోతే భవిష్యత్తు ప్రమాదాలకు కారణమవుతారు.. విలేజ్‌లో రైతుల భూములను కొనుగోలు చేసి, ప్రైమార్క్-1 అండ్ ప్రైమార్క్-2 తోపాటు, కల్పవృక్ష హైరైజ్ టవర్‌లు నిర్మించే పరిసరాలలో, సహజ నీటి ప్రవాహాలు, బండబాట- శంకరమ్మ కుంట కనుమరుగైనట్లు ఆరోపణలు వస్తున్నాయి.. పలుకుబడితో నిర్మించే ఈ బడా నిర్మాణ సంస్థల హైరైజ్ టవర్‌లు, బహుదూర్‌పల్లి విలేజ్‌కి పరిసర, కాలనీలకు ప్రమాదాలు తలపెట్టక ముందే ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, హెచ్‌ఎండిఏ ముందు జాగ్రత్త వహిస్తే బావుంటుందని స్థానికులు కోరుతున్నారు.. ఒకప్పుడు దాదాపు 30 ఫీట్ల విస్తీర్ణంలో ప్రవహించిన నాలా ఎక్కడికక్కడ కుదింపుకు గురైనట్లు తెలుస్తోంది.. కల్పవృక్ష నిర్మాణ దారులు నర్సాపూర్ హైవే సర్వీస్ రోడ్డులో నాలా మళ్ళింపు అందుకు నిదర్శనం.. లింగం చెరువుకు వెళ్ళే సర్‌ప్లస్ నీటి ప్రవాహం ఆక్రమణలతో కుంచించుకు పోయింది.. వెంటనే అప్రమత్తం కాకపోతే, భవిష్యత్తు ప్రమాదాలకు అధికారులే కారణం అవుతారు తస్మాత్ జాగ్రత్త..

ఈ విషయంపై గ్రామ పంచాయతీ ఉన్నప్పుడే భద్రత ఉందని..! పరిపాలనా సౌలభ్యం పేరుతో మున్సిపాలిటీగా ఆవిర్భావం తర్వాతే మరిన్ని సహజ నీటి వనరులు అంతరించి పోతున్నాయి..రెవెన్యూ అధికారులు, హెచ్‌ఎమ్‌డీఏ, అధికారులు, ఎవరూ స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు.. ఫైళ్లలో, మ్యాప్‌లలో మాత్రం ఆ బండ్లబాట%-%శంకరమ్మకుంట పేర్లు ఇంకా పదిలంగా ఉన్నాయి.. కానీ నేలపై వాటి ఆచూకీ లేదు.. మ్యాప్‌లో ఉన్న భూభాగాలు భౌతికంగా ఎలా మాయమయ్యాయి..? ఈ మార్పులకు ఎవరు ఆమోదం తెలిపారు..? సహజ నీటి మార్గాలను పునరుద్ధరించే ప్రణాళిక ఉందా..? అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు.? మ్యాప్‌లో పదిలమైన బండ్లబాట- శంకరమ్మకుంట,కనుమరుగవడం కేవలం పత్రికల్లో వచ్చే కథనాలు కాదు..!ప్రకృతిని నశింపజేసి భావితరాలకుశూన్యాన్ని మిగిల్చే భయంకర ఘటన.. నగర విస్తరణ చరిత్రలో మరో అధ్యాయం..!






బాబాఖాన్ లేక్ఐడి నెం.2856 చెరువు నాలాపై ప్రైమార్క్ ఎ-బ్లాక్ దీనిపైనే.. ఫైల్‌ఫోటో..

-

మొదటి పేజి తరువాయి

దుండిగల్ మండలం- దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహుదూర్‌పల్లి విలేజ్‌లో ప్రభుత్వ భూములతో పాటు.. సహజ సిద్ధమైన జల ప్రవాహపు వనరుల ఆక్రమణలతో..! ఆ గ్రామస్తులను భవిష్యత్తు వరద ముంపుకు బీజం వేస్తున్నారు.. రూ. వేలకోట్లు విలువైన ప్రభుత్వ ఆస్తులను భూ కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు.. ఈ వ్యవహారంలో స్థానిక చోటా మోటా నాయకుల అండతో పాటు..! సంబంధిత అధికార యంత్రాంగమే కీలకంగా సహకరిస్తున్నట్లు స్పష్టమవుతుంది.. బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్ఐడి నెం.2856 చెరువు నాలాను ప్రైమార్క్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి 2000 గజాలు ధారాదత్తం చేసిన ఘనత "నాలుగు శాఖల" అధికార యంత్రాంగానికే దక్కుతుంది.. సదరు ప్రైమార్క్ కబ్జాదారునికి, ప్రభుత్వ ఏదైనా సరే..! మంచి "పలుకుబడి" ఉండటంతో..! నాడు "బీఆర్ఎస్- నేడు కాంగ్రెస్" హయాంలో తన హవాను కొనసాగిస్తున్నాడు..

నిజానికి ఈ ప్రైమార్క్‌ని తప్పు బట్టకూడదు కూడా..! అధికారులు తమ విధులకు కట్టుబడి ఉంటే..! ఇలాంటి కబ్జాదారులు సాహసించరు.. కొందరు అవినీతి అధికారుల ప్రమేయంతో,ఇలాంటి నిర్మాణ సంస్థలు, హైదరాబాద్ మహా నగరాన్ని సర్వనాశనం చేస్తున్నారు.. కాస్త "పచ్చిగడ్డి" పడేస్తే మూగ జీవి గోమాత కూడా, పాలిస్తుంది.. కానీ నెల నెలా రూ.లక్షలు వేతనాలు పొందుతున్న అధికారులు, అమ్ముడు పోయి, ప్రజలను ప్రమాదంలో పెడుతున్నారు.. ఈ విషయంలో స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికీ..! అధికార యంత్రాంగం, అక్రమార్కుల నుండి తాంబూలం పుచ్చుకుని, అండగా ఉండటం పరిపాటిగా మారింది.. ప్రభుత్వం హైడ్రా లాంటి సంస్థలను ఏర్పాటు చేసినా..! పార్కుస్థలాల పరిరక్షణ, సామాన్యుల చిన్న చిన్న ఆక్రమణలపై చర్యలతో సరిపెడుతున్నారనే విమర్శలు లేకపోలేదు.. ప్రస్తుతం తెలంగాణలో అధికార వ్యవస్థ "అలంకార ప్రాయంగా" మారిందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..



పైనుండి లింగం చెరువుకు వచ్చే సర్‌ప్లస్ వాటర్ నాలా..

## ఒకప్పుడు పొలాలకు వెళ్ళిన బండ్లబాట..

బహుదూర్‌పల్లి గ్రామ నక్షలో స్పష్టంగా నమోదైన రెండు సహజ భూ సూచకాలు.. "బండ్లబాట" మరియు "శంకరమ్మకుంట" ఇప్పుడు భౌతికంగా కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామస్తులు పొలాలకు వెళ్లే దారిగా, పశువులు నీరు తాగే చెరువుగా పనిచేసిన ఈ ప్రదేశాలు, ఇప్పుడు హైరైజ్ టవర్‌ల నీడలో మాయం అయ్యాయని ఆరోపిస్తున్నారు..

హైరైజ్ టవర్‌ల దెబ్బకు సహజ నీటి ప్రవాహాలు (సర్‌ప్లస్ నాలాలు) ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయని..! ఈ వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టతను ఇస్తుంది.. బహుదూర్‌పల్లి పరిధిలో పెద్ద ఎత్తున నిర్మాణాలు సాగుతున్న సమయంలో, సహజ జల ప్రవాహ మార్గాలు,కుంచించుకు పోయాయి.. పూర్తిగా మూసుకుపో బాబాఖాన్ లేక్ఐడి నెం. 2856 చెరువు నాలాలోని 17 గుంటల భూమిని "ప్రైమార్క్" సంస్థ కబ్జా చేసినది తెలిసిందేనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు..

## కుంచించుకు పోయిన గొలుసుకట్టు కాలువ..

కేవలం నీటిపారుదల శాఖ పర్యవేక్షణా లోపం..! దుండిగల్ రెవెన్యూ యంత్రాంగం గ్రామ నక్షను పరిగణలోకి తీసుకోకపోవడం, హైరైజ్ నిర్మాణ దారులకు మేలు చేస్తున్నారు.. అధికారుల అలసత్వం, బహుదూర్‌పల్లి గ్రామం వరద విపత్తులకు గురి చేస్తున్నారు.. సూరారం "లింగం చెరువులో కలిపే, సర్‌ప్లస్ నీటి మార్గం, గొలుసుకట్టు కాలువకు తీవ్ర అవాంతరాలు ఏర్పడుతున్నాయి.. మరోవైపు లింగం చెరువు బఫర్‌లో అపార్ట్‌మెంట్ నిర్మాణాలు ఉన్నప్పటికీ, ఇరిగేషన్ ఎన్‌వోసి జారీచేయడం విశేషం..

## నక్షా చెబుతోంది..! నేలపై కనుమరుగైంది..!

దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి విలేజ్ లోని సహజ జలవనరులు హైరైజ్ టవర్‌ల కింద ఒక్కొక్కటిగా ఆక్రమణలకు గురవుతున్నాయి.. గ్రామ నక్షను అనుసరించాల్సిన, అధికార యంత్రాంగం, అమ్ముడు పోయి, తప్పుడు స్కెచ్‌ప్లాన్‌లు ఇస్తున్నారు.. ప్రధానంగా ప్రైమార్క్ కింద నాలా కబ్జా భూ స్థాపితం చేసిన అధికారులు.. బహుదూర్‌పల్లి విలేజ్ మ్యాప్‌లో ఉన్న "బండ్లబాట"%-%"శంకరమ్మకుంట" కనుమరుగు అయింది.. సర్వే నెంబర్లు: 156, 152, 162, 163, 165, 171, 151, 147, 123, 122 పరిధిలో ఈ "బండ్లబాట- శంకరమ్మ కుంట వివాదం తలెత్తినట్టు సమాచారం.. ఈ విషయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో , స్థానిక నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం..




# అక్రమ నిర్మాణాలపై.. రెవెన్యూ "ఉక్కుపాదం"..!



## బాధ్యతలు చేపట్టిన రోజే.. సత్తా చాటిన బాచుపల్లి తహశీల్దార్..

- బాచుపల్లి-నిజాంపేట్" ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు ..!
- తహశీల్దార్ వాణిరెడ్డి ఆదేశాలతో ఆర్ఐల ఆధ్వర్యంలో కూల్చివేతలు..
- బాచుపల్లి సర్వే నెం.290, 292 మరియు నిజాంపేట్ సర్వే నెం.191లో నిర్మాణాలు..
- గ్రామానికో "జిపివో" నియామకం ప్రభుత్వ భూముల లెక్కలు తేల్చేందుకు..

మేడ్చల్ జిల్లాలో తహశీల్దార్ల బదిలీలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెను మార్పులు.. దుండిగల్, బాచుపల్లి, కుత్బుల్లాపూర్ మండలాల్లో నూతన తహశీల్దార్లు బాధ్యతలు చేపట్టి, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై దృష్టి సారించారు.. ఈ నేపథ్యంలో కబ్జాదారులకు గుబులు పుట్టించే విధంగా రెవెన్యూ కొరడా ఝుళిపిస్తుంది.. గతంలో ఉన్న తహశీల్దార్లు కొందరు పలుకుబడితో సుదీర్ఘ కాలం విధుల్లో కొనసాగగా.. మరొకరు, యూనియన్ నాయకుల హెూదాలో ఒకేచోట విధులు, నిర్వర్తించింది తెలిసిందే.. ఇక మరో మహిళా తహశీల్దార్ ఆరు నెలలే విధుల్లో ఉన్నప్పటికీ, ఉన్నతాధికారుల ఆదేశాలతో..! అత్యంత విలువైన ప్రభుత్వ భూమికి నాలా కన్వర్శన్ చేసిన విషయం నియోజకవర్గంలోనే హాట్ టాపిక్‌గా మారింది..మరోవైపు బాచుపల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే.. మండలంలో కూల్చివేతలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే విధంగా ఉన్నాయని పలువురు ప్రశంసిస్తున్నారు.. దుండిగల్, కుత్బుల్లాపూర్ నూతన తహశీల్దార్లు, "జిపివో" లను నియమించి ప్రభుత్వ భూముల కబ్జాలను గుర్తించడంలో నిమగ్నమైనట్టు సమాచారం.. దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 30:

నూతన తహశీల్దార్లు బాధ్యతలు, నియోజకవర్గం లోని 3 మండలాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.. ప్రతి మండలంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు నూతన తహశీల్దార్లు, పారదర్శకతతో విధులు నిర్వర్తించ బోతున్నట్లు, బాచుపల్లి తహసీల్దార్ శ్రీమతి వాణిరెడ్డి, బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే నిరూపితమైందని స్థానికులు అభిప్రాయం తెలియజేశారు.. బాచుపల్లిలో గత మూడేళ్ళుగా, అడపాదడపా చర్యలతోనే మమః అనిపించారని పలువురు ఆరోపించారు.. బాచుపల్లి తహశీల్దార్ ఆదేశాలతో గురువారం రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాల తొలగింపును చేపట్టారు. ఆర్ఐలు భానుచందర్, మల్లేశ్వర్‌రావు, అండ్ జీపీవోల సమన్వయంతో బచుపల్లి మండల పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్ సర్వే నెంబర్లు 290, 292లో అక్రమంగా నిర్మించిన 4 గదులు, 6 బేస్‌మెంట్లు, ఒక కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారు.. నిజాంపేట్‌లోని సైదప్ప బస్తీలో సర్వే నెంబర్ 191లో అక్రమంగా నిర్మించిన 2 గదులను కూడా, రెవెన్యూ అధికారులు తొలగించారు.. ప్రభుత్వ భూములను కాపాడే దిశగా అధికారులు వేగంగా చర్యలు చేపట్టడం స్థానికుల్లో నమ్మకాన్ని కలిగించిందని పలువురు ప్రశంసించారు..



బాచుపల్లి
రాజీవ్ గాంధీ నగర్ సర్వే నెంబర్ 290, 292, మరియు నిజాంపేట్ సర్వే నెంబర్ 191 ప్రభుత్వ భూముల ఆక్రమణతో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు అభినందనీని ఆకుల సతీష్ అన్నారు.. బాచుపల్లి ఎమ్మార్వో వాణిరెడ్డి బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతూ కూల్చివేతలు చేపట్టడం శు భసూచికమని తెలిపారు.. అక్రమ నిర్మాణాలపై చర్యలకు ఆదేశించిన ఎమ్మార్వోకి మరియు రెవెన్యూ సిబ్బందికి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నందుకు ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు.. భవిష్యత్తులోనూ ఇదేవిధంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు..



# మండల కేంద్రమైన తుగ్గలిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపి వేయాలి.

## వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన తుగ్గలిలో గురువారం రోజున వైఎస్సార్సీపీ నాయకులు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి లు గ్రామ ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు.మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని,ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని,నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని వారు ప్రజలకు తెలియజేసి ప్రజల నుండి సంతకాలను సేకరించారు. కోటి సంతకాల కరపత్రాలను సేకరించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అందజేసి,మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే విధంగా చర్యలు చేపడతారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎంపిటిసి రాజు,మాజీ సర్పంచులు దేవరాజు,పురుషోత్తం, మామిళ్ళకుంట సత్యప్ప,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,తుగ్గలి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైభవంగా పుష్పాలు ఊరేగింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తీక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు గురువారం తిరుమలలో ఘనంగా జరిగింది.

తిరుమలలోని కళ్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏవైనా తెలియక దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కళ్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుండి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నదన్నారు.శ్రీవారి పుష్పయాగానికి బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో గురువారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

## మొంతా తుఫాన్ భాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జగిత్యాల సహకార సంఘ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి**



**హైదరాబాద్ పెన్ పవర్:**గత రెండు రోజులుగా మొంతా తుఫాన్ ప్రభావం తో కురిసిన వర్షాలతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జగిత్యాల సహకార సంఘం అధ్యక్షులు పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం ఆయన మీడియా కు ప్రకటన విడుదల చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులను తీవ్రంగా నష్ట పరిచాయాన్నారు. కోతకు వచ్చిన వరి, పత్తి, మొక్క జొన్న, ఇతర పంటలు నీట మునిగి ఇసుక మెటలు పెట్టాయన్నారు. ఈ సీజన్ లో మొదటి నుంచి రైతన్న లు ఇబ్బందులతోనే వ్యవసాయం చేశారని మొంతా తుఫాన్ ప్రభావం తో కురిసిన వర్షాలు రైతులను నిండా ముంచాయని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకొనే చర్యలు చేపట్టాలని పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి కోరారు.

## 83మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్ కు

# అనుమతి తప్పనిసరి



**జగిత్యాల: పెన్ పవర్:** జగిత్యాల జిల్లాలో మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్, నూతన క్వారీల మంజూరు కోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యాయనం సంస్థ(సీయా) జారీ చేసిన పర్యావరణం అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అనుమతికి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదికను పర్యావరణం, అటవీ,వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లా సర్వే నివేదికను రూపొందించినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికను ప్రజా అభిప్రాయం కోసం జిల్లా వెబ్ సైట్లో https://jagtial.telangana.gov.in నందు పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికపై అభిప్రాయాలను జిల్లా మైనింగ్ కార్యాలయానికి 21 రోజుల లోపు పంపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మైనార్టీ ఓట్ల కోసమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి

- మొదటి పేజి తరువాయి

భంగం కలిగించిన వ్యక్తిని గవర్నర్ కోటాలో కాంగ్రెస్ ఎలా ఎమ్మెల్సీని చేస్తుంది? మజ్లిస్ పార్టీని ప్రసన్నం చేసుకునేందుకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు ప్రయత్నిస్తున్నాయి. ఒవైసీ సోదరులపై ఈగ వాలకుండా ఈ రెండు పార్టీలు కాపు కాస్తున్నాయి. మజ్లిస్ పార్టీ తమ గుర్తుపై ఎందుకు పోటీ చేయడం లేదో, ఎవరి సూట్‌కేసులకు అమ్ముడుపోయిందో చెప్పాలి. గతంలో మజ్లిస్‌తో కలిసి భారత రాష్ట్ర సమితి ఎలాంటి అరాచకాలు కొనసాగించిందో, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడా అదే చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిస్తే భారత రాష్ట్ర సమితిలో చేరతారు.. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు గెలిస్తే కాంగ్రెస్‌లో చేరతారు. భాజపా ఒక్కటే దేశ సంక్షేమం, గౌరవం కోసం పనిచేసే పార్టీ. జూబ్లీహిల్స్ ఎన్నికలో మంత్రులకు డివిజన్లు కేటాయించారు. వీరు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తూ ఇతర పార్టీ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు సర్వేలు చేశామని చెబుతూ..తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దుబ్బాక, హుజూరాబాద్‌లో మాదిరే భాజపా జూబ్లీహిల్స్‌లోనూ గెలుస్తుంది.

**గోరక్షకులపైనే అక్రమ కేసులు**

ఘట్‌కేసర్‌లో గోరక్షక్ సేవకుడు ప్రశాంత్ కుమార్ (సోనూసింగ్)పై మజ్లిస్ నాయకుడు ఇబ్రహీం ఖురేషీ తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన సంచలనం రేపింది. దీన్ని భాజపా తీవ్రంగా ఖండించింది. మేం ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడి ప్రశాంత్‌కు సకాలంలో చికిత్స అందేలా చూశాం. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేశామని, మరొకరు పరారీలో ఉన్నారని రాచకొండ కమిషనర్ తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి గోవులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. గోరక్షకులపైనే అక్రమ కేసులు బనాయించి బెదిరిస్తున్నారు. దేశంలో మెజార్టీ ప్రజలు గోవులను పూజిస్తారు. వారి మనోభావాలను గుర్తించి గోహత్యపై నిషేధం విధించారు. కానీ ఈ చట్టాలు, నిబంధనలు గత పదేళ్లుగా తెలంగాణలో అమలు కావడం లేదు' అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఎంఎస్ రాజు వ్యాఖ్యలపై దుమారం

**హైదరాబాద్ పెన్ పవర్:**టీడీపీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎం.ఎస్. రాజు తాజాగా చేసిన వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్నారు. ఆయన భగవద్గీత వల్ల ప్రజల బతుకులు మారలేదని వ్యాఖ్యానించారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉండి, పవిత్రమైన భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంఎస్ రాజు వ్యాఖ్యలపై విశ్వహిందూ పరిషత్ నేతలు ఫైర్ అయ్యారు. ఆయన టీటీడీకి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## తుఫాన్ తో రాష్ట్రవ్యాప్తంగా భారీ నష్టం

**హైదరాబాద్ పెన్ పవర్:**తుపాను ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా పెద్దఎత్తున నష్టం జరిగిందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్,పార్థశారది అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి పర్యటించారు. అన్నంబొట్లవారిపాలెం, పర్చూరు ప్రాంతాల్లో పొంగుతున్న వాగులను పరిశీలించారు. పర్చూరులో ఇళ్లలో నిల్వ ఉంచిన పొగాకు మండెలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నం నుంచి ప్రకాశం జిల్లా వరకు వాగుల ఉధృతితో పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. తడిసిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని.. 24 గంటల్లోనే పునరుద్ధరణ పనులు చేసినట్లు చెప్పారు. నేటి సాయంత్రంలోగా వ్యవసాయ కనెక్షన్లు కూడా పునరుద్ధరిస్తామన్నారు.

## కాంగ్రెస్ ను ఓడించి బుద్ధి చెప్పాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**నిరుద్యోగులను నిట్ట నిలువునా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఇలాంటి పార్టీని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఓయూ జేఏసీ నేతలు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ గుడి వద్ద ఓయూ జెఏసి విద్యార్థి నేతలు బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉన్నప్పటికీ కూడా నోటిఫికేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

**హైదరాబాద్ పెన్ పవర్:**కృష్ణా జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. దేవస్థాన ప్రాంగణానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ ఆలయ సూపరిండెంట్ అచ్యుత మధుసూదన్ రావు , ఆలయ అర్చక బృందం పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు.తరువాత పవన్ కళ్యాణ్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి సంబంధించిన విశిష్ట అర్చనలు, ఆశీర్వచనాలు అందజేశారు.దర్శనాంతరం ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ ని దేవస్థాన మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. పవన్ కళ్యాణ్ కు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని సూపరిండెంట్ అచ్యుత మధుసూదన్ రావు బహుకరించారు

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా ఛండీ హెూమం ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఛండీ హెూమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేషపూజ, హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా అక్టోబరు 30 నుండి నవంబరు 07వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీ కామాక్షి అమ్మవారి హెూమం (చండీయాగం) వైభవంగా జరుగనుంది.ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పూజ, హెూమం, చండీహెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు హెూమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేష దీపారాధన చేపట్టనున్నారు.కాగా, గృహస్తులు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు.ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ , ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు వెన్నెముక ఎన్డిఆర్ ఎఫ్!

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు ఎన్డిఆర్ఎఫ్ వెన్నెముక వంటిదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అటవీ అగ్నిప్రమాదాలు, పర్వత రక్షణ చర్యలు, సీబీఆర్ఎన్ వంటి కొత్త రకాల విపత్తులను ఎదుర్కొనడానికి ఎన్డీఆర్ఎఫ్ సిద్ధమైందని చెప్పారు. విపత్తు గురైన ప్రజలను కాపాడేందుకు ప్రాణాలు కోల్పోయిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది త్యాగాలు దేశం ఎన్నటికీ మరువదన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ధైర్యం, అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తి అని కొనియాడారు. ఈరోజు న్యూఢిల్లీలో న్యూఢిల్లీలో ఎన్డిఆర్ఎఫ్ అమరవీరుల సంస్మరణ సభకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. సంస్థ మెంబర్ సెక్రటరీ రాజేంద్ర సింగ్, సభ్యులు రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ అటా హుస్సేన్ , డీజీ పీయూష్ ఆనంద్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారితో కలిసి ఫొటో దిగారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. అందులోని ముఖ్యాంశాలు:

దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన ఎన్డీఆర్ఎఫ్ అమరవీరులకు ఘన నివాళి అర్పించడం ద్వారా వారి సేవలను, త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన సమయమిది. ఈ స్మారక చిహ్నం కేవలం రాతి నిర్మాణం కాదు, మన ఎన్డీఆర్ఎఫ్ సైనిక దళాలు, రాష్ట్ర పోలీస్ బలగాల వీరత్వం, నిబద్ధత, అచంచల కర్తవ్య భావానికి ప్రతీక. ఈ రోజు దేశ సేవలో తమ వారిని కోల్పోయిన కుటుంబాల మధ్య ఉండటం నాకు గర్వం మరియు గౌరవంగా ఉంది. నేను మీ అందరికీ వందనాలు తెలియజేస్తూ, దేశం ఎల్లప్పుడూ వారి త్యాగాన్ని స్మరించుకుంటుందని, వారి ధైర్యం మరియు అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని హామీ ఇస్తున్నా.మన పోలీస్ బలగాలు, అందులో అర్ధసైనిక దళాలు మరియు రాష్ట్ర పోలీస్ దళాలు, దేశ భద్రత మరియు శాంతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వారి ధైర్యం మరియు త్యాగం వల్లే మనం సరిహద్దులను రక్షించగలుగుతున్నాము, అంతర్గత భద్రతను కాపాడగలుగుతున్నాము, ఉగ్రవాదం, నక్సలిజం వంటి ప్రమాదాలను ఎదుర్కొనగలుగుతున్నాము. ఎన్డిఆర్ఎఫ్ మన దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు వెన్నెముక వంటిది. ఈ ఎన్డీఆర్ఎఫ్ చూపుతున్న క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, త్యాగభావం ప్రపంచస్థాయి ప్రశంసనీయమైనది. ఏ విపత్తు వచ్చినా, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు సిద్ధంగా ఉండటం గొప్ప విషయం.




# రైతులకు టార్పాలిన్లు కచ్చితంగా అందజేయాలి!



**హైదరాబాద్ పెన్ పవర్:**అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా టార్పాలిన్లు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంఛార్జి కలెక్టర్ గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, వడ్ల తేమ శాతం పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులు వరి కోతలు మరో రెండు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు.

వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకునేలా చూడాలని, సన్నరకం వడ్లను కూడా తీసుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పెద్ద చెరువును పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్



**హైదరాబాద్ పెన్ పవర్:**బద్వేల్ పట్టణంలోని పెద్ద చెరువును కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరగడంతో, సేఫ్టీ బండ్ పరిస్థితులు నీరు ప్రవహించే మార్గాలు కలెక్టర్ పరిశీలించారు.ద

ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది కలెక్టర్‌కు వివరాలు అందజేశారు. ప్రజల భద్రత కోసం అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.చివరిగా, చెరువు పరిసరాల్లో శుభ్రత, చెత్త తొలగింపు మరియు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట బద్వేల్ ఆర్డిఓ చంద్ర మోహన్ బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీకగా "రన్ ఫర్ యూనిటీ 2K రన్" కార్యక్రమం




**హైదరాబాద్ పెన్ పవర్:**సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆలోచనలను స్మరించుకుంటూ, దేశ ఐక్యతకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ "రన్ ఫర్ యూనిటీ 2%ఖ% రన్" లో పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని చాటాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., అన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31 %ర% ) ను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ 2%ఖ% రన్" ఉదయం 7:00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్క్ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యువత, ప్రజా ప్రతినిధులు సామాజికవేత్తలు, కవులు కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు వివిధశాఖల అధికారులు, సిబ్బంది ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ కోరారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "దేశ ఏకత, సమైక్యతకు ప్రతీకైన సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఐక్యతకు ప్రతీకగా 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

# జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారములో దూసుకెళ్తున్న వనపర్తి శ్రేణులు...



**హైదరాబాద్ పెన్ పవర్:**నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రహ్మత్ నగర్ డివిజన్లో 152బూతు నుండి 160బూతు ఇంచార్జీలుగా ఉంటూ స్థానిక నాయకుల సమన్వయం చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.

23నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గుర్తుచేస్తూ ఆరు గ్యారంటీలు అయిన మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,ఆటో కార్మికులకు 15000,కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు రైతులకు రైతు భరోసా,రుణ మాఫీ,వంటి పథకాలు ఇవ్వకుండా హరిగోస పెడుతున్నారని వివరించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మంచినీళ్ళ,కరెంట్ రావడం లేదని రోడ్లు అధ్వానంగా తయారు అయినాయని మళ్ళీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కె.సి.ఆర్ ని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని మాగంటి.సునీత గెలుపు ఖాయం అని శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ జెడ్.పి.టి.సి బోర్ల.భీమయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, ధర్మా నాయక్,మండల యువత అధ్యక్షులు ట్యాల.రాము,పాతపల్లి.గోవిందు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి,బొల్లారం.నారాయణ,మాజీ సర్పంచ్ రాధాకృష్ణ,లోకేష్,శంకర్ నాయక్,కృష్ణ నాయక్,జయరాములు,గోవిందు నాయక్,గోపి,బాలరాజు పాల్గొంటున్నారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ కార్తీక్

**హైదరాబాద్ పెన్ పవర్:**చాగలమర్రి మండలంలోని నేలంపాడు గ్రామంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గౌ. జిల్లా సంయుక్త కలెక్టర్ కార్తీక్ పరిశీలించడం జరిగింది. మోంతా తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలకు పంట నష్టం వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఒక బృందంగా ఏర్పడి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక రెండు మూడు రోజుల్లో పంపించావలసినదిగా ఆదేశించారు. ఈ పంట నమోదు జరిగి పంట నష్టం కలిగిన రైతులు తమ పొలం పరిధిలోని రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , మండల వ్యవసాయాధికారి, ఎం.పి. డి. ఒ గ్రామ వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బంది ఇతర రైతులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సై తిమ్మారెడ్డి ను కలిసిన మండల టిడిపి సీనియర్ నాయకులు




**హైదరాబాద్ పెన్ పవర్:**మండల పరిధిలో ఎస్సై తిమ్మారెడ్డిను టిడిపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా తో సన్మానం చేయడం జరిగింది ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సహకరించాలని తెలియజేశారు మండలంలో ప్రజలందరికీ ఎప్పటికీ అందుబాటులో ఉంటానని ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చినటువంటి ఫిరాదులు సమస్యలు పరిష్కరిస్తానని మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా కృషి చేస్తామని అదేవిధంగా ప్రజలందరికీ పోలీస్ వారు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ దేశాయ్ మాధవస్వామి, ముగతి, ఈరన్న గౌడ్, రైస్ మిల్ నారాయణరెడ్డి , ఇబ్రహీంపురం శంకరమ్మ జోలపురం దేవేందర్ రెడ్డి , చిన్న కొత్తిలి బ్రహ్మేంద్ర రెడ్డి, నాగలదిన్నె షరీఫ్, ఉరుకుంద, లచ్చప్ప టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి పంపిణీ చేసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**హైదరాబాద్ పెన్ పవర్:** ద్వేల్ నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పిటల్ ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కొందరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించమని అభ్యర్థించగా నా అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేస్తూ పంపించిన 14,77,428 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్బంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం




**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నేడు ఉదయం 7:00 గంటలకు జిల్లాలో కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు మరియు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రన్ ఫర్ యూనిటీ, కార్యక్రమంలో భాగంగా రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేతెలిపారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రన్ లో ప్రజలు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఐక్యత,జాతీయ సమైక్యత స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు.

జిల్లా కేంద్రంతో పాటుగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించే రన్ ఫర్ యూనీటి కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

# రైతులను ఆదుకుంటాం



**సిద్దిపేట పెన్ పవర్:**హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కోహెడ మండలం బస్వాపూర్ పోరెడ్డిపల్లిలో వరద ఉధృతికి తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య వెళ్ళే బ్రిడ్జి వద్ద మోయ తుమ్మెద వాగు, ముంపునకు గురైన వారి పంట, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ కరీంనగర్,సిద్దిపేట,హనుమకొండ జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ పరిధిలో పూర్తిగా నష్టం జరిగింది. రైతాంగం పూర్తిగా నష్టపోయింది. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతింది..కొట్టుకుపోయింది. రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. ఇప్పుడే ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హుస్నాబాద్ లో పర్యటించాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేశాం. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలి..ఇక్కడ పర్యటించాలి. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని ప్రభుత్వం బాధ్యత గా రైతులను ఆదుకుంటాం. నియోజకవర్గంలో ముగ్గురికి ప్రాణ నష్టం జరిగిందని వెల్లడించారు.

## అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాటా ఇవ్వరా.

**హైదరాబాద్:** పెన్ పవర్లక్డి కపుల్ లోని అశోక హోటల్ లో 130 బీసీ కుల సంఘాలతో ఎంపీ ఆర్ కృష్ణయ్య సమావేశం నిర్వహించారు...ఈ కార్యక్రమానికి వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కృష్ణయ్య మాట్లాడుతూ లీగల్ గా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల కల్పించాలి..పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునేది లేదు. మాకు బిచ్చం వద్దు. మాకు న్యాయంగా కావాలి..రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం ఆగదు..నవంబర్ రెండో వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర నిర్వహిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు కూడా వచ్చాయి. మొన్న జరిగిన బంధు లో 350 మందిని అక్రమంగా అరెస్ట్ చేశారు. దేశం మన వైపు చూస్తుంది. భారత దేశంలో బీసీ కులాల ఉద్యమం తెలంగాణ నుండి ప్రారంభమైంది. మన ఉద్యమానికి ప్రభుత్వాలు భయబడుతున్నాయి. కేసులు పెట్టడం అన్యాయం. పోరాడుతుంటే నాయకత్వం అదే వస్తుంది. నేను పార్టీలను, ప్రభుత్వాలను ఎదుర్కోవాలి. బీసీ లకు చట్టపరంగా రిజర్వేషన్లు అమలు అయ్యాకే నాజీవి పోయిద్ది. వేరే రాష్ట్రాలలో బీసీ ఉద్యమం లేదు. వేరే రాష్ట్రాలకు కూడా మన ఉద్యమం తీసుకెళదాం. బిసి బిల్లు పార్లమెంటులో పెట్టి, రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు. కొట్లాడి గురుకులాలు, హాస్టల్లో ఫీజు రీయింబర్స్మెంట్ సాధించుకున్నాం. ఇక సాధించవలసింది రాజ్యాధికారం మాత్రమే. ఉద్యమం పెరిగే కొద్ది పోటీ తత్వం పెరుగుతుంది. మన బిడ్డలు ఎమ్మెల్యేలు అయ్యే స్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్లాలి. ఉస్మానియా యూనివర్సిటీ మరొకసారి వీరవిజృంభణ చేయాలి. రాజ్యాధికారం సాధించడమే నా చివరి కోరిక. మాకు 76 ఏండ్లుగా అన్యాయం చేశారు. రెడ్డి జాగృతి వాళ్ళు కేసు వేసి ఆపడం ఎంత వరకు న్యాయం. మా నోటికాడా అన్నం ముద్ద లాక్కుంటున్నారు రెడ్డి జాగృతి వాళ్ళు. రిజర్వేషన్ వ్యతిరేకులే ఆటంకం. ఇంకా ఏ ఆటంకాలు లేవు. అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాట ఇవ్వరా. ప్రతి పార్టీలో బీసీ లు ఉన్నారు. బీసీలను అనుగదొక్కుతున్నారని అన్నారు.

# అధికారులకు సెలవులు రద్దు

**హైదరాబాద్, అక్టోబరు 30: పెన్ పవర్**తెలంగాణ వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావం గట్టిగానే ఉంది. పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. దీనిపై ప్రభుత్వం స్పందించింది. జోరుగా వర్షాలు పడుతున్న టైంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణ జరుగుతున్న టైంలో వర్షాల వల్ల ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫీల్డ్లో ఏం జరుగుతుందో సీఎంవోకు ఎప్పటికప్పుడు సమాచారం అందివ్వాలని చెప్పారు. అలా రిపోర్టు ఇవ్వకపోయిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. విపత్తు టైంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరిస్తున్న టైంలో వర్షాలు పడుతున్నందున ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కేంద్రానికి ఒక మండల స్థాయి అధికారి నియమించాలని తెలిపారు. వర్షాలు ఎక్కువగా ఉన్న చోట ధాన్యాన్ని సమీపంలోని పంక్షన్ హాల్లోకి తరలించాలని చెప్పారు. ప్రతి ధాన్యం కేంద్రంలో ఏం జరుగుతుందో చెబుతూ ప్రతి రోజూ రిపోర్టు ఇవ్వాలని నిర్దేశించారు. అలా రిపోర్టు ఇవ్వకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటనే తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి జిల్లా యంత్రాంగం ఒక మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని చెప్పారు. రోడ్లు పరిస్థితి ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్నుడైవర్ట్ చేయాలని చెప్పారు. వాగులు వంకలు, చెరువుల పరిస్థితి తెలుసుకొని సమీపంలోని ప్రజలను అధికారులను అలర్ట్ చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏమన్నారంటే... "16 జిల్లాలపై తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందిదీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నాం. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. వరంగల్లో తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలి. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి .జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. వాతావరణ పరిస్థితుల బాగోలేకపోవడంతో ఇవాల్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నా .రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తా. తుపాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది." అని చెప్పారు. వరంగల్లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి సూచించారు. హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలు ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రోడ్లన్నీ మునిగిపోయాయి. పంటలు నీట మునిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పూర్తిగా పాడైపోయింది. రాశులుగా పోసిన ధాన్యం వర్షపు నీటికి కొట్టుకుపోయింది. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం మొలకెత్తింది. మరికొద్ది రోజులుల చేతికి వస్తుందని అనుకున్న పంట ఇలా నీటిపాలు కావడంపై అన్నదాతలు లబోదిబోమంటున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వాపోతున్నారు.

# వరద నీళ్లలో బీఆర్ఎస్ నేతలు







**వరంగల్, అక్టోబరు 30: పెన్ పవర్**భారీ వర్షాలతో వరంగల్ నగరం నీట మునుగుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్లోని జూబ్లీహిల్స్లో ఊరేగడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంత్రుల జల్సాలకు హెలికాప్టర్లు వస్తాయి గానీ, ప్రజలు ఆపదలో ఉంటే రావా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. హనుమకొండలోని జులైవాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డు తదితర జలమయమైన ప్రాంతాల్లో ఆయన గ్రేటర్ వరంగల్ అధికారులతో కలిసి పర్యటించి, వరద పరిస్థితిని సమీక్షించారు.సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ... "మొంథా తుఫాన్ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాలు, టీవీలు, బీరువాల వంటి విలువైన వస్తువులు నాశనమయ్యాయి. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీళ్లలోనే గడపాల్సి రావడం దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు.సమ్మయ్య నగర్లో పశువులు, గేదెలు వరద ఉధృతికి కొట్టుకుపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆస్తి నష్టంతో పాటు పశుపక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా ఉండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. "వరద సమయంలో మంత్రులు జిల్లాలకు ఇన్చార్జులుగా ఉండి ప్రజలకు అండగా నిలవాలి.

కానీ, జూబ్లీహిల్స్లో డివిజన్లకు ఇన్చార్జులుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉంది" అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే వరద ముంపు ప్రాంతాల్లో ఆస్తి నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



హైదరాబాద్ పెన్ పవర్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడదానికి ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ ,రఘు చంధర్ వివిధ సర్కిళ్ల సి.ఐలు ఎస్.ఐ, పోలీస్ సిబ్బంది,యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు. సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను రెడ్ క్రాస్ సొసైటీ అందజేశారు..అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడదానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ అదికారులను అభినందించారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి,రవి,కరుణాకర్, ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ని కలిసిన శ్రీశైలం చైర్మెన్ పోతుగుంట రమేష్ నాయుడు..



హైదరాబాద్ పెన్ పవర్:గురువారం ( అక్టోబర్ 30 ) టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిశారు శ్రీశైలం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు. తిరుమలలో జరిగిన ఈ భేటీలో స్వామివారి వస్త్రము, ప్రసాదం అందజేసి దోర్నాల దగ్గర భక్తులు, యాత్రికుల కోసం టీటీడీ వసతి సముదాయం, డార్మెటరీ నిర్మించాలని కోరారు రమేష్ నాయుడు. అలాగే శ్రీశైలంలో కూడా టీటీడీ వసతి సముదాయాన్ని నిర్మించాలని ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ క్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సానుకూలంగా స్పందించారని.. టీటీడీ తరపున బోర్డు మెంబెర్ భాను ప్రకాష్ రెడ్డిని శ్రీశైలం వెళ్లి ఎన్ని గదులు అవసరం అవుతాయో పరిశీలించి టీటీడీ పాలకమండలి తెలియజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పదిరోజుల్లో శ్రీశైలం దర్శనానికి వచ్చి వసతి సముదాయాల గురించి పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక ఇస్తామని చెప్పారని అన్నారు రమేష్ నాయుడు.అడిగిన వెంటనే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా వసతి గదుల సముదాయం నిర్మిస్తామని చెప్పినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోతో పాటు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్,స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలి



**విద్యాశాఖ ను తనవద్ద ఉంచుకోని విద్యార్థుల భవిష్యత్ తో రేవంత్ రెడ్డి చెలగాటం**

**ఎస్ఎఫ్ఐ నేతలు ఆరోపణలు**

హైదరాబాద్ పెన్ పవర్::విద్యాశాఖ ను తనవద్ద ఉంచుకోని విద్యార్థుల భవిష్యత్ తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెలగాటం ఆడుతున్నారని ఎస్ఎఫ్ఐ నేతలు ఆరోపించారు.

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఉన్నత విద్యా సంస్థలు బంద్ విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కన్వీనర్ చంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్పు తెస్తామని గొప్పలు పలికి అధికారంలోకి వచ్చాక విద్యారంగ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు .విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి సుమారు 8 వేల కోట్లు పైగా బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బకాయిలు దశలు వారీగా విడుదల చేస్తామని ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్లు కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు.

విద్యాసంస్థలల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే 1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వారు ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోకుండా హామీ తప్పిందని అన్నారు.

కనీసం యాజామన్యాలు ఫీజులు రాలేదని పేరుతో రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్ ఫీజులు విద్యార్థుల నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని పేద ఎస్సీ.ఎస్టీ, వెనుకబడిన, మైనార్టీ వర్గాలు విద్యార్థుల లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపుకోసం గ్యారెంటీ ఇచ్చి జీ.వో. ఇచ్చి విద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి గా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండి, కనీసం ఇన్ని సంవత్సరాలు నుండి పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని అన్నారు.

నవంబర్ మొదటి వారంలో బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరణ చేసి ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

విద్యపై ముఖ్యమంత్రి కి అవగాహన లేకపోవడం వల్లన,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల విద్యారంగం ఆగమాగం అవుతుందని బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, డైట్, కాస్మోటిక్ ఛార్జీలు బకాయిలు, ఫీజులు బకాయిలు, ఇలా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రేవంత్ రెడ్డి స్పందించడం లేదని అన్నారు.

తక్షణమే ముఖ్యమంత్రి విద్యారంగం సమస్యలు పై రివ్యూ చేసి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుంటే ప్రభుత్వానికి విద్యార్థి లోకం తగిన గుణం చెపుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్,శివమణి, వినయ్,శ్రీజయ్,శ్రీరామ్,కార్తిక్, చంటి,బన్నీ,ఐనాన్,ముజాఫ్,నిషన్, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ కాల్స్ రికార్డ్ చేస్తున్నట్లు ఫేక్ పోస్ట్... సీపీ సజ్జనార్ క్లారిటీ




హైదరాబాద్ పెన్ పవర్: తాను వాట్సాప్ కాల్స్ రికార్డు చేస్తున్నట్టు, ప్రతి పోస్టునూ పర్యవేక్షిస్తున్నట్టు సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఆ పోస్టు తాము పెట్టలేదని వెల్లడిం చారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రేపటి నుంచి కొత్త వాట్సాప్, ఫోన్ కాల్ నియమాలు అమలు చేయబడుతున్నాయని సీపీ సజ్జనార్ ఫోటో ఉప యోగించి తెలంగాణ పోలీస్, సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ పేరుతో పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతోంది. అన్ని కాల్స్ రికార్డు, సేవ్ చేయబడతాయని, వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ (ఎక్స్) అన్ని సోషల్ మీడియాలు పర్యవేక్షిం చబడతాయని ప్రచారం జరిగింది. అలాగే మీ ఫోన్ మంత్రిత్వ శాఖ వ్యవస్థకు కనెక్ట్ చేయబడుతుందని పోస్టర్లో తప్పుడు ప్రచారాన్ని వ్యక్తి చేశారు. దీంతో ఈ పోస్టర్ వివిధ సామాజిక మాధ్య మాల్లో వైరల్ గా మారింది. ఈ పోస్టు సృష్టించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.